



నర్సాపూర్ నియోజకవర్గంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన మాజీమంత్రి హరీష్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు లేనిపోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత రైతులకు నాణ్యమైన కరెంటు నీళ్లు ఇవ్వకపోవడంతో రైతులు పంట దశలో ఎండిపోతుండగా కాపాడుకునేందుకు రైతులు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు రైతుల ఉసురు రేవంత్ రెడ్డికి ముడుతదన్నారు ఇది కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల దొంగ ప్రేమ చూపిస్తున్నాడని హరీష్ రావు మండిపడ్డారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హత్నూర మండల్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మాజీ ఎంపీపీ నర్సింలు మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు పండుగ రవికుమార్ నస్తీపూర్ సర్పంచ్ ప్రమీల సాయిలు నస్తీపూర్ ఉప సర్పంచ్ మహేందర్ పటేల్ హత్నూర మండల్ మాజీ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మధు పటేల్ కోపరేట్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ దౌల్తాబాద్ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ నాయకులుఎండి సాజిద్ ఎండి ఇబ్రహీం సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరేందర్ ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వెంకట్ బల్మూరిపై నిరాధార ఆరోపణలు చేయడం దుర్మార్గమైన చర్య

కనకాల శివాజీ కురుమ



హైదరాబాద్:నవంబర్ 06;(వాయిస్ టూ డే): ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మరియు వారి దంపతుల వైవాహిక జీవితానికి సంబంధించి నిరాధార ఆరోపణలు చేస్తూ, సమాజంలో ఆయన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ తెలిపారు.రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత జీవితాలపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఆయన పేర్కొన్నారు. కేవలం తమ పార్టీ నాయకుల మెప్పు పొందడం కోసం అసత్య ప్రచారాలకు పాల్పడుతూ, ఇతరుల గౌరవ మర్యాదలకు భంగం కలిగించే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులపై విమర్శలు చేయాలంటే వాస్తవాలు, ఆధారాలతో మాట్లాడాలని, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తే చట్టపరమైన మార్గాల్లో ఎదుర్కొంటామని కనకాల శివాజీ కురుమ హెచ్చరించారు.



భవితా కేంద్రాల పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లోనూ సమాన అవకాశాలు

క్రీడల్లో గెలుపోటముల కంటే పాల్గొనడం, ఆత్మవిశ్వాసం ముఖ్యం:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- శుక్రవారం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవితా కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడా దినోత్సవం పిల్లల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, ఐక్యతను పెంపొందించే ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. క్రీడల్లో గెలుపోటముల కంటే పాల్గొనడం,తమ ప్రతిభను ప్రదర్శించడం ఎంతో ముఖ్యమని పిల్లలకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఇతర పిల్లలతో సమానంగా చదువుకోవడంతో పాటు క్రీడల్లో కూడా రాణించగలరని తెలిపారు.వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, సరైన శిక్షణ,ప్రోత్సాహం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.పారా ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని తెలిపారు. భవితా కేంద్రాల పిల్లలకు కూడా క్రీడల్లో ఉన్న అవకాశాలను పరిచయం చేసి,వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.పారా ఒలింపిక్స్‌లో రాణించిన క్రీడాకారుల విజయగాథలను పిల్లలకు వీడియోల ద్వారా చూపించి,వారిలో స్ఫూర్తి నింపాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రత్యేక విద్యావసరాలు కలిగిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పిల్లలకు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో సమగ్ర అభివృద్ధి కల్పించేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులను అభినందిస్తూ, పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. పిల్లలను క్రీడా కార్యక్రమాలకు తీసుకురావడానికి తల్లిదండ్రులు చేస్తున్న కృషి, సహకారం ఎంతో విలువైనదని అన్నారు.క్రీడా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారికి, ప్రోగ్రామ్ అధికారికి, భవిత కేంద్రాల ఇంచార్జీలకు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. క్రీడల్లో విజేతలైన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనలకు అర్హులని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందడం మాత్రమే విజయానికి ప్రమాణం కాదని, పాల్గొనడం, ప్రయత్నించడం, పట్టుదలతో ముందుకు సాగడం నిజమైన విజయమని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, సమ్మిళిత విద్య సమన్వయకర్త పెసరు లింగారెడ్డి,భువనగిరి మండల విద్యాధికారి సిహెచ్ రంగరాజన్, రాయగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ అండాలు,భవిత కేంద్రాల ఇంచార్జీలు, ప్రత్యేక విద్య మరియు క్రీడా విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సత్వర కేసుల పరిష్కారానికి శివ నాయక్ కృషి

ఘనంగా వీడ్కోలు సన్మానం

భద్రాచలం, నవంబర్ 06 : భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గా పనిచేసిన వి. శివనాయక్ నాయక్ సత్వర కేసుల పరిష్కారానికి ఎంతో కృషి చేసారని పలువురు కొనియాడారు. శివనాయక్ బదిలీ పై నల్లగొండకు వెళ్తున్న సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు సన్మాన, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి ఈ కార్యక్రమం కు అధ్యక్షత వహించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ జడ్జి వి. శివనాయక్ నాయక్ బాధ్యతలు నిర్వర్తించిన కాలంలో న్యాయపాలనను అత్యంత సమర్థవంతంగా, వేగవంతంగా అందిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చారని కొనియాడారు. ముఖ్యంగా పేద ప్రజల ముంగిటికే న్యాయాన్ని తీసుకెళ్లాలనే ఉన్నతమైన తపనతో, చట్టం అందించే ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో ఆయన నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విస్తృతంగా న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చట్టాల పట్ల చైతన్యాన్ని, అవగాహనను పెంపొందించారని కొనియాడారు. కేవలం ఒక న్యాయమూర్తిగానే కాకుండా, తన ఉదారత, సేవాభావంతో సామాన్య ప్రజల గుండెల్లో కూడా ఆయన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని సభ కొనియాడింది.

బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ఎంతో సమన్వయంతో మెలుగుతూ వృత్తిగత గౌరవాన్ని



పెంపొందించారని, వారి అంకితభావం, నిష్పాక్షిక తీర్పులు మరియు క్రమశిక్షణతో కూడిన సమయపాలన రాబోయే తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం సన్మానాన్ని స్వీకరించిన జడ్జి శ్రీ వి. శివనాయక్ నాయక్ గారు భావోద్వేగంతో మాట్లాడుతూ.. భద్రాచలంలో తన పదవీకాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, ఇక్కడి బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందించిన ఆత్మీయత, సహకారాలను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రెటరీ తాతా లలిత, కోశాధికారి డి. రాము, కల్చరల్ సెక్రెటరీలు కొరసా కృష్ణార్జునరావు మరియు కొత్త మల్లేష్, లైబ్రరీ సెక్రెటరీ పగడాల కవిత, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి పాల్గొన్నారు. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎ. దుర్గాభవాని, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, భద్రాచలం సీఐ ఎస్. రాజు విచ్చేసి జడ్జి గారి సేవలను ప్రశంసిస్తూ వారి భావి జీవితం మరింత సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.

అలాగే ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోటా దేవదానం, మాజీ అధ్యక్షులు జయరాజు, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రమణారావు, ఎం.వి. ప్రసాద్ రావు, గోడపర్తి నాగరాజు, పలివెల నరసింహారావు, ఏ.వి. కృష్ణ ప్రసాద్, రావి రామ్మోహన్, పి. సోమరాజు, పసుపులేటి రాంబాబు, పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, ముత్యాల కిషోర్, బండారు అరుణ్ చందు, కాపుల ప్రకాష్, పి. భాస్కరరావు, ఎస్. మల్లేష్, అవులూరి సత్యనారాయణ, కె. అరుణశ్రీ, పామరాజు తిరుమలరావు, ఎస్. నర్మద, ఎం.వి.రమ, పడిసరి శ్రీనివాసరావు, చీమల నరసింహారావు, పాయం రవి వర్మ, వైద్యుల వెంకటేశ్వర్లు, సాధనపల్లి సతీష్, జి. రామ తిరుపతి, బండారు రమేష్ బాబు, యు. గౌతమ్ కుమార్, సింగం శ్రీధర్, అశోక్ భాష్యం శారద, దాట్ల సంధ్య, వై. విద్యాధరి తో పాటు కోర్టు కార్యాలయ సిబ్బంది, భద్రాచలం మరియు పరిసర ప్రాంతాల సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జడ్జి గారిని పూలమాలలు, శాలువాలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం పోస్టర్ ఆవిష్కరించినజహిరాబాద్ఎమ్మెల్యే మాణిక్‌రావు



జహిరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 06 జహీరాబాద్ శాసనసభ్యులు.మాణిక్‌రావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఖఐజెజీఖ) జహీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'చలో హైదరాబాద్' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు..?హైదరాబాద్‌లో నిర్వహించనున్న 10వ సర్వసభ్య సమావేశాన్ని పురస్కరించుకుని ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఈ నెల 11వ తేదీన జరగనున్న సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆహ్వాన పత్రికను అందజేశారు.?ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు, స్థానిక ఉర్దూ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

లూసియానా యూనివర్సిటీ (అమెరికా) గౌరవ డాక్టరేట్ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

డా: కాయితి శంకర్, స్టేట్ -కో ఆర్డినేటర్



రాయికల్(వాయిస్ టుడే): సమాజంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి లూసియానా యూనివర్సిటీ అమెరికా వారు గౌరవ డాక్టరేట్ అవార్డు మరియు ఇంటర్నేషనల్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ శుక్రవారం పత్రిక ప్రకటన లో తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20 తేదీ లోపు 9491322556 నెంబర్ కు దరఖాస్తు పంపాలని కోరారు సెలక్షన్ అయిన వారికి ఈ నెల13తేదినవ దేశరాజధాని ఢిల్లీలో 29వ తేదిన కలకత్తాలో అవార్డు,మెడల్ సర్టిఫికెట్ ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.



ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

రాయికల్ (వాయిస్ టుడే): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని భీమన్న దేవస్థానం వద్ద శుక్రవారం ఉచిత మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 65 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి జెడ్ సి మ్యకల రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా షుగర్, బీపీ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ట్రెజరర్ సుధావేణి మురళి గౌడ్, దాసరి గంగాధర్, సంకోజి అశోక్, సామల సత్యనారాయణ, భూమేష్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపీ వైద్యులు కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల వైద్య సహాయ చెక్కు అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, (వాయిస్ టుడే): నవంబర్ 06: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని న్యాల్కల్ మండలం మంగి గ్రామానికి చెందిన బోగ రాములు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల వైద్య సహాయ చెక్కును జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు మల్‌రెడ్డి, అమీర్, తుమ్మనపల్లికి చెందిన షేక్ సోహెల్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.